పేదల ఆరాధ్య దైవం వైఎస్సార్

- శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాల్లో వేడుకగా వైఎస్సార్ 74వ జయంతి
- పేదలకు అన్నదానం చేసిన బియ్యపు పవిత్రారెడ్డి

రేణిగుంట: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేదల పక్షపాతిగా పేదల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని మండల ఇన్‌చార్జి బియ్యపు పవిత్రారెడ్డి అన్నారు. వైఎస్సార్ 74వ జయంతి వేడుకలు శనివారం శ్రీకాళహస్తి నియోజక వర్గంలో ఘనంగా నిర్వహించారు.

శ్రీకాళహస్తి పట్టణంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద బియ్యపు పవిత్రారెడ్డి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, గుమ్మడి బాలకృష్ణయ్య, ఉన్నం వాసునాయుడు, వయ్యాల కృష్ణారెడ్డి, సిరాజ్‌బాషా, జయరామయ్య, పులి రామచంద్ర, కంఠా ఉదయ్, కృష్ణయ్య, అంకయ్య, శంకరయ్య, రమణయ్య తదితరులు పాల్గొన్నారు. శ్రీకాళహస్తి పట్టణం ఏపీసీడ్స్ కూడలి వద్ద ఆటోవర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు హరినాయుడు ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ముఖ్య అతిథిగా బియ్యపు పవిత్రారెడ్డి పాల్గొని వైఎస్సార్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మార్కెట్ కమిటీ చైర్మన్ మధు, బుజ్జిరెడ్డి, నాగ, కుప్పయ్య, వారీష్ తదితరులు పాల్గొన్నారు.

రేణిగుంటలో...

రేణిగుంట ఆర్టీసీ బస్టాండు ఆవరణలో జరిగిన వైఎస్సార్ జయంతి వేడుకల్లో బియ్యపు పవిత్రారెడ్డి పాల్గొని తొలుత భారీ కేకును కత్తిరించి పంచిపెట్టారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో రేణిగుంట ఎంపీపీ కలపాటి హరిప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు సంధ్య, వైస్ ఎంపీపీ సుజాత, జువ్వల దయాకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, రేణిగుంట సర్పంచ్ నగేషం, పేరూరు పురుషోత్తంరెడ్డి, యోగేశ్వరరెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ నాగసుబ్రమణ్యంరెడ్డి, సర్పంచులు ముద్దురాయులు, మునిశేఖర్‌రెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యుడు సుభాన్‌రాజా, రసూల్, గిరిరెడ్డి, ఖదీర్, ఇరానీ ఖాదర్, ఉపసర్పంచ్ ఇర్ఫాన్, నగరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఏర్పేడులో...

ఏర్పేడులో వైఎస్సార్ విగ్రహం వద్ద ఆయన జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బియ్యపు పవిత్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వైఎస్సార్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి నివాళులు అర్పించారు. చెల్లూరులో బియ్యపు ఆకర్ష్ రెడ్డి వైఎస్సార్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మండల ఇన్‌చార్జి గున్నేరి కిషోర్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు జనార్ధన్‌రెడ్డి, శ్రీనివాసులుయాదవ్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు నల్లపాళెం శివయ్య, మాజీ ఎంపీటీసీ కూనాటి రమణయ్యయాదవ్, మునిరత్నంనాయుడు, వెంకట్రామానాయుడు, మునిరత్నంరెడ్డి, లోకనాథరెడ్డి, గన్నేరు పవన్‌యాదవ్, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తొట్టంబేడులో:

తొట్టంబేడు మండలం పెద్దకన్నలిలో వైస్ ఎంపీపీ మల్లికమ్మ ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేకును కత్తిరించి పంచిపెట్టారు. ఎంపీటీసీ పద్మ, కన్నలి భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

రాజన్నకు ఘన నివాళి

నారాయణవనం: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా శనివారం నారాయణవనంలోని వైఎస్సార్, అంబేడ్కర్ విగ్రహాలకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ నాయకులతో, కలిసి కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అన్నదానం చేశారు. ఎంపీపీ దివాకర్‌రెడ్డి, జెడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యుడు కోనేటి సుమన్‌కుమార్, మాజీ ఎంపీపీ సుదర్శనరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ సారకాయలు, జేసీఎస్ కన్వీనర్ కోనేటి బాబు, నాయకులు ఏకాంబరం, అన్నాదొరై, ఊరప్ప పాల్గొన్నారు.

పిచ్చాటూరు: మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కేవీ భాస్కర్ నాయుడు, నాయకులు తొప్పయ్య, సర్పంచ్ అన్నాదురై, చెంగల్రాయ రెడ్డి నివాళులర్పించారు. నాగలాపురంలో పార్టీ మండల కన్వీనర్ అపరంజి రాజు, రైతు సలహా మండలి చైర్మన్ చిన్నదొరై, నాయకులు ఎస్ఎం సురేష్, శ్యామ్, మధన్ రెడ్డి, ఆనంద్ నివాళులర్పించారు.

వరదయ్యపాళెం: పార్టీ మండల కన్వీనర్ దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వరదయ్యపాళెం బస్టాండ్ ఆవరణలోని వైఎస్సార్ విగ్రహం వద్ద పార్టీ నాయకులు నివాళులర్పించారు. పేదలకు అన్నదానం చేశారు. జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు, పార్టీ మండల కన్వీనర్ దయాకర్‌రెడ్డి, దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్‌బాబు, నాయకులు దామోదరరెడ్డి, హరిబాబురెడ్డి, చిన్న, బందిల సురేష్, చంద్రారెడ్డి, అబ్దుల్ పాల్గొన్నారు.

బుచ్చినాయుడుకండ్రిగ: వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఆరణివిద్యానాథరెడ్డి ఆధ్వర్యంలో నీర్పాకోట గ్రామంలోని వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వాస్పత్రిలోని రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకల సుబ్బలక్ష్మి, నాయకులు అజయ్‌కుమార్‌రెడ్డి, లక్ష్మీపతిరెడ్డి, హరిబాబు, నిరంజన్‌రెడ్డి, మోహన్‌రావు, ఇమామ్‌బాషా, మునిరాజా పాల్గొన్నారు. అలాగే స్థానిక బస్టాండ్ ఆవరణలో ఏఎంసీ చైర్మన్ ఉగ్గుమూడి సంధ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. వైస్ ఎంపీపీ మునికృష్ణారెడ్డి, నాయకులు గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

కేవీబీపురం: మండలంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ గవర్ల కృష్ణయ్య, ఎంపీపీ మునిలక్ష్మి, వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్, జెడ్పీటీసీ మునెమ్మ, శాస్త్రి రాజు పాల్గొన్నారు.



రేణిగుంటలో కేక్ కట్ చేస్తున్న బియ్యపు పవిత్రారెడ్డి, వైఎస్సార్ సీపీ శ్రేణులు



నారాయణవనం: అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం, వైఎస్సార్ సీపీ నాయకులు





శ్రీకాళహస్తిలో వైఎస్సార్ విగ్రహం వద్ద అన్నదానం చేస్తున్న దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, శ్రీకాళహస్తి ఏపీ సీడ్స్ కూడలి వద్ద అన్నదానం చేస్తున్న బియ్యపు పవిత్రారెడ్డి



ఏర్పేడు మండలం చెల్లూరులో నివాళి అర్పిస్తున్న బియ్యపు ఆకర్ష్ రెడ్డి



ఏర్పేడులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



తొట్టంబేడు మండలం పెద్ద కన్నలిలో వైఎస్సార్ జయంతి వేడుకల్లో వైస్ ఎంపీపీ మల్లికమ్మ



పిచ్చాటూరులో..



నాగలాపురంలో..



వరదయ్యపాళెంలో..



బీఎన్‌కండ్రిగ: రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ



కేవీబీపురంలో అన్నదానం

సర్పంచ్‌పై ఆరోపణలు తగదు

రేణిగుంట: మండలంలోని తూకివాకం సర్పంచ్ మునిశేఖర్‌రెడ్డిని దళిత వ్యతిరేకిగా ముద్రవేస్తూ 2వ వార్డు సభ్యురాలు ధనమ్మ అర్థరహిత ఆరోపణలు చేయడం తగదని మండల దళిత సంఘ నాయకురాలు, తూకివాకం సచివాలయ కన్వీనర్ కూలి అరుణాదేవి అన్నారు. మండలంలోని తూకివాకం దళితవాడ సమీపంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ధనమ్మ వ్యాఖ్యలను ఖండిస్తూ నినాదాలు చేశారు. ఆమె మాట్లాడుతూ గ్రామంలో సర్పంచ్ సహకారంతోనే అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు గుర్తుచేశారు. వార్డు సభ్యురాలు ధనమ్మ సర్పంచ్ దగ్గర 15సవర్ల బంగారు గొలుసు తీసుకుని తాకట్టు పెట్టుకుందని, అది అడిగితే లేనిపోని విమర్శలు చేస్తోందని చెప్పారు. దళిత సంఘ నాయకులు ముందుగా గ్రామానికి వచ్చి నిజానిజాలను తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘ నాయకులు టి.మోహన్‌బాబు, రమేష్, అనిల్, సునీల్, రామనాథం, సూర్య ప్రకాష్, గణేష్, ఈశ్వర్, రవి, కూలి సుబ్బమ్మ, సునీతమ్మ తదితరులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న దళిత సంఘ నాయకులు

సత్యవేడు అభివృద్ధిలో వైఎస్సార్ మార్క్

సత్యవేడు: వెనుకబడిన సత్యవేడు నియోజకవర్గం అభివృద్ధిలో దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి చెరగని ముద్ర వేశారని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. శనివారం సత్యవేడు బేరిశెట్టి కల్యాణ మండపంలో రైతు దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రూ.70 లక్షలతో ఏర్పాటు చేసిన డాక్టర్ వైఎస్సార్ అగ్రిటెస్టింగ్ ల్యాబ్‌ను ప్రారంభించారు. కలెక్టర్ వెంకటరమణరెడ్డి, ఆదిమూలం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైఎస్సార్ హయాంలో శ్రీసిటీ ఏర్పాటు, డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల, నీటి వసతికి ఉబ్బలమడుగు, భూపతేశ్వర కోనల అభివృద్ధికి నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు. నాడు శ్రీసిటీలో వందల పరిశ్రమలు స్థాపించడంతో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయన్నారు. రైతుల మేలు కోసం ముఖ్యమంత్రిగా ఉచిత విద్యుత్ పథకంపై తొలి సంతకం చేసి రైతులకు అండగా నిలిచారన్నారు. అనంతరంకార్యాలయ సమీపంలో మొక్కలు నాటారు. సీహెచ్‌సీ గ్రూపులకు రాయితీపై అందించిన రైతు సేవా పరికరాలు, ట్రాక్టర్లను పరిశీలించారు. వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని కలెక్టర్‌తో కలసి అన్నదానం చేశారు. కార్యక్రమంలో నారాయణవనం జెడ్పీటీసీ సభ్యులు సుమన్‌కుమార్, పి.విజయలక్ష్మి, ఎంపీపీ వి.ప్రతిమ, మండల కన్వీనర్లు సుశీల్ కుమార్ రెడ్డి, అపరంజి రాజు, శ్యాంప్రసాద్‌రెడ్డి, సురుటుపల్లి ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం, కలెక్టర్ వెంకటరమణారెడ్డి

పంట చేనుకు పండగొచ్చింది

- అన్నదాతకు వెన్నుదన్నుగా రైతు భరోసా కేంద్రాలు
- ఆర్బీకేల ద్వారా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు

నారాయణవనం మండలంలో ఆర్బీకేల ద్వారా రైతులకు అందించిన సేవలు

మట్టి నమూనాల సేకరణ –	640 నమూనాలు
పచ్చిరొట్ట ఎరువులు –	400 క్వింటాళ్లు
వేరుశనగ విత్తనాలు –	1450 క్వింటాళ్లు
పంపిణీ చేసిన ఎరువులు –	650 టన్నులు
కస్టమ్ హైరింగ్ సెంటర్ –	8
వైఎస్సార్ రైతు భరోసా సాయం 3,364 రైతులు –	4.54 కోట్లు
వైఎస్సార్ సున్నా వడ్డీ రుణాలు 65 మంది రైతులకు –	8.45 లక్షలు
25 మందికి పంట నష్ట పరిహారం –	రూ.3.25 లక్షలు

నారాయణవనం: రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ అధికారం చేపట్టగానే సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టిని సారించారు. గ్రామస్థాయిలో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో సేవలను అందిస్తున్నారు. పంటలు వేసేందుకు అవసరమైన పెట్టుబడి సాయాన్ని ప్రభుత్వమే సమకూరుస్తూ, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించి సాగుపై అన్నదాతలకు భరోసా కల్పిస్తోంది. నాలుగేళ్లుగా ప్రకృతి అనుకూలించడంతో వ్యవసాయం పండుగలా సాగవుతోంది. టీడీపీ ప్రభుత్వ హయాంలో వ్యవసాయం పట్ల పూర్తి వివక్ష కొనసాగింది. ధాన్యానికి మద్దతు ధర, కొనుగోళ్ల వరకూ అన్నింటా రైతులను ప్రభుత్వం మోసగించింది. మిల్లర్లతో మిలాఖత్ అయి మొక్కుబడిగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల నడ్డి విరిచింది. కౌలు రైతులకు సాయం అందకపోవడంతో పంట నష్టపోయిన అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకోవాల్సిన దుస్థితి ఉండేది.

ఆర్బీకేల ద్వారా రైతుల చెంతకే సేవలు

వ్యవసాయంలో విత్తు నుంచి పంట విక్రయం వరకూ రైతన్నలకు అన్ని విధాలుగా తోడ్పాటునందించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశారు. తద్వారా ప్రతి గ్రామంలో రైతుల చెంతకే సేవలు అందిస్తున్నారు. మండలంలో 12 రైతు భరోసా కేంద్రాల పరిధిలో 3,680 మంది రైతులు ఖరీఫ్‌లో 2,822 ఎకరాల్లో, రబీలో 1664 ఎకరాల్లో ఈ క్రాప్ నమోదు చేసుకుని సాగు చేస్తున్నారు. ఆర్బీకేల్లోనే డిజిటల్ కియోస్కల ద్వారా సర్టిఫై చేసిన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను బుక్ చేసుకున్న గంటల్లోనే రైతుల ముంగిట అందిస్తున్నారు. ఆర్బీకేలకు అనుబంధంగా యంత్ర సేవా కేంద్రాలు, నియోజకవర్గ కేంద్రమైన సత్యవేడులో ఇంటిగ్రేటెడ్ అగ్రిల్యాబ్స్ ఏర్పాటు చేశారు. ప్రతి ఎకరాలో సాగయ్యే పంటల వివరాలను ఈ-క్రాప్ ద్వారా నమోదు చేయడం, ఈ డేటా ఆధారంగా పైసా భారం పడకుండా పంటల బీమా, పెట్టుబడి రాయితీ, సున్నా వడ్డీ, పంట రుణాలు వంటి సంక్షేమ ఫలాలు రైతులకు అందిస్తున్నారు. రైతులకు పగటిపూటే నాణ్యమైన 9 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేయడం, వైఎస్సార్ యంత్ర సేవా పథకం కోసం 8 కేంద్రాలను ఏర్పాటు చేసి వివిధ గ్రామాల రైతులకు నాలుగు ట్రాక్టర్లతో పాటు 24 వ్యవసాయ యంత్రాలను రూ.18.98 లక్షల రాయితీపై అందజేశారు. చరిత్రలో తొలిసారిగా నారాయణవనం మండలంలో వర్షాలకు నష్టపోయిన 25 మంది రైతులకు రూ.3.25 లక్షలు ప్రభుత్వ సాయం అందింది.



సముదాయం ఆర్బీకేలో ఎరువుల కొనుగోలు చేస్తున్న రైతులు



యంత్రంతో కలుపు తీస్తున్న రైతు

ఆర్బీకేలతో రైతులకు మేలు



ఆర్బీకేలతో రైతులకు ఎంతో మేలు జరుగుతోంది. ప్రభుత్వ సేవలపై రైతులకు విశ్వసనీయత పెరిగింది. ఈ క్రాప్‌తో పంటలు నష్టపోయిన రైతులకు సాయం అందుతోంది. నాణ్యమైన పురుగు మందులతోపాటు ఎరువులను విక్రయిస్తున్నారు. తొలిసారిగా కౌలురైతైన నాకు రూ 13,500 ఏటా రైతుభరోసా కింద పొందుతున్నా.

–శేషవులు, రైతు, బొప్పరాజుపాళ్యం

కౌలు రైతులకు సకాలంలో సాయం



వైఎస్సార్ రైతు భరోసా ద్వారా ఏటా కౌలు రైతులకు రూ.13,500 చొప్పున సాయం అందిస్తున్నారు. పెరిగిన సాగు ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న రైతులకు ఈ సాయం ఎంతో మేలు చేస్తుంది. గత ఏడాది వర్షాలకు పంట పూర్తిగా నష్టపోగా ఎకరానికి రూ.7,500 చొప్పున 1.74 ఎకరాలకు రూ.10,440 పరిహారం అందించారు. సీఎం జగన్ రైతులకు అండగా ఉన్నారు.

–దొరైరాజ్, రైతు, పాలమంగళం

యంత్రాలతో ఎంతో ఉపయోగం



ప్రభుత్వం అందించే యంత్రాలతో వ్యవసాయ రంగానికి మరింత మేలు జరుగుతోంది. ఖరీదైన యంత్రాలు కొనుగోలు చేసే ఆర్థిక స్థోమత సన్న, చిన్నకారు రైతులకు ఉండదు. వైఎస్సార్ యంత్రసేవా పథకం ద్వారా ప్రభుత్వం నుంచి రాయితీపై అర్హులైన రైతులు యంత్రాలు పొందవచ్చు.

–శరవణ, రైతు, నారాయణవనం.

శ్రీవారి సేవలో ప్రముఖులు

తిరుమల: శ్రీవారిని శనివారం బీసీ కమిషన్ చైర్మన్ శంకర్ నారాయణ, ప్రముఖ క్రికెట్ ప్లేయర్లు రాబిన్ ఊతప్ప, ఆర్పీ సింగ్, తెలంగాణ ప్రభుత్వ విప్ ఎమ్మెస్ ప్రభాకర్‌రావు ఉన్నారు. శ్రీవారి దర్శనం అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో ప్రముఖులను పండితులు వేద ఆశీర్వదించారు. అధికారులు లడ్డూ ప్రసాదాలతో సత్కరించారు.

యువతకు మార్షల్ ఆర్ట్స్ విద్య అవసరం

చంద్రగిరి(తిరుపతి రూరల్): యువతకు మార్షల్ ఆర్ట్స్‌ను నేర్పించడం ఎంతో అవసరమని తిరుపతి అడిషనల్ ఎస్పీ వెంకట్రావు తెలిపారు. చంద్రగిరిలోని ఒక ప్రైవేటు హోటల్‌లో శనివారం న్యూ మాంక్స్ తాయ్-చి కుంగ్-ఫు ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ విద్య అనేది భౌతిక మానసిక, ఆధ్యాత్మిక యుద్ధ కళని తెలిపారు. ఈ విద్య లోతైన శ్వాసను ప్రోత్సహిస్తుందని, రక్త ప్రసరణను మెరుగుపరచడంలో కీలకంగా వ్యవహరిస్తుందని తెలిపారు. ఈ ఆర్గనైజేషన్ ద్వారా తిరుపతి లో సెప్టెంబర్ 9, 10వ తేదీల్లో పోటీలు ఉంటాయని తెలిపారు. అనంతరం నిర్వాహకులు అడిషనల్ ఎస్పీ వెంకట్రామ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో విశ్రాంత ఎస్పీ డేవిడ్, జనరల్ సెక్రటరీ దినేష్, హీరా కళాశాల మేనేజర్ అజీజ్, అడ్వకేట్ దామోదర్, కుంగ్ ఫు మాస్టర్ జీవీ రాఘవ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అడిషనల్ ఎస్పీ వెంకట్రావు

క్లుప్తంగా

ప్రసన్న వేంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు



బుచ్చినాయుడుకండ్రిగ: మండల కేంద్రంలోని శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామికి శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి విగ్రహానికి అభిషేకాలు చేసి వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. భక్తులు కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం ఉత్సవమూర్తులను ఊరేగించారు.

కాటూరు దళితవాడలో సిమెంట్ రోడ్లు



బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కాటూరు దళితవాడ వీధుల్లో సిమెంట్ రోడ్లు వేశారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కాటూరు గ్రామ సచివాలయానికి రూ. 20 లక్షలు మంజూరు చేశారు. ఈ నిధులతో సిమెంట్ వేశారు. పీఆర్ ఏఈ నాగరాజు, వైఎస్సార్‌సీపీ నేత మణినాయుడు రోడ్డు పనులను పర్యవేక్షించారు. దీనిపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

ప్రమాదకరంగా రోడ్డు



కోతకు గురైన రోడ్డు

తొట్టంబేడు(శ్రీకాళహస్తి): మండలంలోని చియ్యవరం మలుపు నుంచి ఎల్లకారు రైల్వే స్టేషన్‌కు వెళ్లే రోడ్డు మార్గం ప్రమాదకరంగా ఉంది. రోడ్డుకు ఇరువైపులా కోతకు గురికావడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే మార్గంలో రాత్రి సమయంలో వాహనాలు ఎదురెదురుగా వచ్చినప్పుడు అధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి

నారాయణవనం: సత్యవేడు నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే ఆదిమూలం, జెడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యుడు సుమన్‌కుమార్ కలెక్టర్‌ను కోరారు. సత్యవేడులో రైతు దినోత్సవానికి వెళుతున్న కలెక్టర్‌ను నారాయణవనం బైపాస్‌లోని వైఎస్సార్ సర్కిల్ వద్ద స్వాగతం పలికారు. వారి వెంట ఎంపీపీ దివాకర్‌రెడ్డి, సుదర్శనరెడ్డి ఉన్నారు.

సీఎస్‌కు సాదర స్వాగతం



స్వాగతం పలుకుతున్న కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జేసీ బాలాజి

రేణిగుంట: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డికి శనివారం రాత్రి రేణిగుంట విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది. ఆయనకు కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జాయింట్ కలెక్టర్ డికె బాలాజి, ఎస్పీ పరమేశ్వరరెడ్డి తదితరులు పుష్పగుచ్ఛాలను అందించి స్వాగతం పలికారు. అనంతరం ఆయన తిరుపతికి రోడ్డుమర్గాన బయల్దేరి వెళ్లారు.

హనుమంతునిపై ఊరేగిన సుందరరాజస్వామి



తిరుచానూరు(చంద్రగిరి): తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో సుందరరాజ స్వామి అవతారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. శనివారం రాత్రి స్వామి వారు హనుమంత వాహనంపై ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. ఉదయం స్వామికి నిత్యకైంకర్యాలు చేశారు. మధ్యాహ్నం శ్రీకృష్ణ స్వామి ముఖమండపంలో స్నపన తిరుమమంజనం చేశారు. సాయంత్రం ఉభయదేవేరులతో కలిసి స్వామి ఊంజల్‌పై కొలువై భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి హనుమంతుడిపై కొలువుదీరి ఊరేగుతూ భక్తులను ఆశీర్వదించారు.

నేడు గరుడ వాహన సేవ:

అవతారోత్సవాల్లో భాగంగా చివరి రోజైన ఆదివారం మధ్యాహ్నం 2గంటలకు అభిషేకం, సాయంత్రం 5 గంటలకు ఊంజల్ సేవ, రాత్రి గరుడ వాహన సేవ జరుగనుంది.